ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 19 | శనివారం 20, సెప్టెంబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

మా కొత్త నగరం పేరు భారత్ ఫ్యూచర్ సిటీ!

హైదరాబాద్ సమీపంలో సిద్ధం చేస్తున్నాం

9 వర్టికల్ రంగాలకు ప్రత్యేకంగా న్యూసిటీ

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నా డ్రీమ్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

హైదరాబాద్ సమీపంలో కొత్త నగరాన్ని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9 వర్టికల్ రంగాలకు ప్రత్యేకంగా న్యూసిటీ నిర్మాణం ఉంటుందని, కొత్త నగరం పేరు 'భారత్ ఫ్యూచర్' సిటీ అని చెప్పారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను క్రియేట్ చేయడం తమ ప్రభుత్వం లక్ష్యం అని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనా.. హైదరాబాద్‌కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తన డ్రీమ్ అని, మహాత్మా గాంధీ యంగ్ ఇండియా పేరుతో ఇచ్చిన స్ఫూర్తిని తాను ఫాలో అవుతాను ఐ సీఎం చెప్పారు. పెట్టుబడులే లక్ష్యంగా ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సుకు సీఎం రేవంత్ హాజరయ్యారు. సదస్సులో 'విజన్ తెలంగాణ రైజింగ్ 2047' అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... 'కొత్త నగరాన్ని నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేశాం. 9 వర్టికల్ రంగాలకు ప్రత్యేకంగా న్యూసిటీ నిర్మాణం జరుగుతుంది. మా కొత్త నగరం పేరు 'భారత్ ఫ్యూచర్' సిటీ. నాలెడ్జితో పాటూ పెట్టుబడులు కావాలి. తెలంగాణలో ఆర్గానికి ..మిగతా 2లో

హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాలతో మాట్లాడతాం

02

ట్రంప్ విధానాలు అమెరికాకే నష్టం చేస్తాయి

అమెరికాను వీడాలనుకునే సంస్థలు తెలంగాణకు రావాలి

తెలంగాణకు వచ్చే సంస్థలకు అన్ని వసతులు కల్పిస్తాం

దేశంలో, రాష్ట్రంలో అంతర్జాతీయ కంపెనీలకు పెట్టుబడులు పెట్టాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో ఓ ట్రంప్ ఉండేవారు

కేసీఆర్‌పై సీఎం రేవంత్ పరోక్ష విమర్శలు

ఇష్టరాజ్యంగా పరిపాలన నడిపించే వారు ట్రంప్

దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం వరుస సమావేశాలు

02

వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్

వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం అమలు

గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవం

మంత్రి అశ్వినీ వైష్ణవ్

నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :

దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్వినీ వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ ..మిగతా 2లో

నాపై ఇంటెలిజెన్స్ నిఘా

తన కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని వెల్లడి

ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటానోనని ప్రభుత్వంలో ఆసక్తి

నేను ఇప్పుడు ఏం చేయను : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

02

అంచనాలు లేని వేళ ఖర్చు లెక్కలు ఎలా?

మాజీ మంత్రి హరీశ్ రావు గణితం కొత్త మ్యాజిక్.!

తుమ్మిడిహట్టి ఖర్చు అంచనాలు లేవు

4.47 లక్షల ఎకరాల ఆయకట్టు అబద్ధం

పారదర్శక పాలన, రైతు సంక్షేమంపై కట్టుబాటు

హరీశ్ తప్పుడు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయకట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ..మిగతా 2లో

పండుగొస్తే.. దండుకోవడమేనా?

ప్రత్యేక బస్సుల పేరుతో 50 శాతం అదనపు వసూళ్లు సరికాదు

ప్రయాణికులపై పెను భారం మోపడం దుర్మార్గం

పాత బస్సులకే స్పెషల్ బోర్డులు తగిలించి దోపిడీ చేస్తున్నారు

ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణలో పండుగ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ..మిగతా 2లో

జూనియర్ ఎన్టీఆర్‌కు గాయం

యాడ్ షూటింగ్‌లో ఘటన

వెంటనే ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చిన వ్యక్తిగత సిబ్బంది

ఆందోళన చెందాల్సిన పనిలేదంటున్న సన్నిహిత వర్గాలు

సామాజిక మాధ్యమం వేదికగా స్పందిస్తున్న అభిమానులు

02

ఎన్నికల్లో పోటీ చేయని 474 పార్టీలపై ఈసీ వేటు!

నిబంధనలు ఉల్లంఘించిన పార్టీలపై ఈసీ కఠిన చర్యలు

రెండో దశలో మరో 474 పార్టీల నమోదు రద్దు

ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడమే ప్రధాన కారణం

రెండు నెలల్లో మొత్తం 808 పార్టీల తొలగింపు

దేశంలో ప్రస్తుతం 2,046 గుర్తింపు లేని పార్టీలు

02

మన హైస్కూల్లో రేవంత్ ఫెయిల్

అందుకే కేసీఆర్ పంపించేశాడు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మన దగ్గర రేవంత్ రెడ్డి హైస్కూల్ చదుకున్నాడు. పిల్లగాడు బాగా చదవడం లేదని, ఫెయిల్ అయ్యిండని కేసీఆర్ పంపించేశాడు అని కేటీఆర్ చురుకలంటించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాదులో మాత్రం బీఆర్ఎస్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వనగరంగా మార్చిన బీఆర్ఎస్‌ను అన్ని స్థానాల్లో గెలిపించారు. ప్రత్యర్థులు ..మిగతా 2లో

ఏ పార్టీలో ఉన్నానో స్పీకరే తేలుస్తారు

సుప్రీం కోర్టు తీర్పుపై స్పీకర్ తమకు నోటీసులు ఇచ్చారు

నేను సమాధానం ఇచ్చాక నా పార్టీ ఏదో స్పీకర్ తేలుస్తారు

కేసీఆర్ గతంలో 36 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని రాజీనామా చేయించలేదు

విలేకరుల ప్రశ్నకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమాధానం

02

మా కొత్త నగరం పేరు 'భారత్ ఫ్యూచర్' సిటీ!

మొదటిపేజీ తరువాయి

పంటలు పండుతున్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి, మీ పెట్టుబడులకు భద్రత ఉంటుంది. రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ చేశాం. ప్రపంచంలోనే డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి.. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్స్‌గా మారండి. ఎడ్యుకేషన్‌పై దృష్టి పెట్టండి. నాలెడ్జ్ హబ్‌పై ఫోకస్ పెట్టండి. ఎవరు పెట్టుబడులు పెట్టడానికి వచ్చినా.. వాళ్లకు పూర్తిగా మా సపోర్ట్ ఉంటుంది' అని చెప్పారు. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నా డ్రీమ్. మహాత్మా గాంధీ యంగ్ ఇండియా పేరుతో ఇచ్చిన స్ఫూర్తిని నేను ఫాలో అవుతాను. ఈ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు కచ్చితంగా వస్తాయి. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ కూడా ఎంతో ఆలోచనతో ప్లాన్ చేశాం. ఒలింపిక్స్‌లో సౌత్ కొరియా తెస్తున్న మెడల్స్ చూస్తే ఆశ్చర్యమేస్తోంది. దేశం పొలిటికల్గా ఫెయిల్యూర్ వల్ల ఒలింపిక్స్‌లో మెడల్స్ కొట్టలేకపోతున్నాం. మాకు ఎటువంటి పోర్ట్ లేదు. అందుకే మచిలీపట్నం పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే విత్ రైల్వే లైన్ కావాలని కోరుతున్నాం. 2025 డిసెంబర్ 9న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేస్తాం. 40 శాతం బల్క్ డ్రగ్స్ తెలంగాణ ఉత్పత్తి చేస్తోంది. వాక్సిన్లు కూడా తెలంగాణ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. మా సిస్టమ్ మీకు అనుకూలంగా ఉంది, తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. ట్రంప్ నిర్ణయాల వల్ల అమెరికాకే నష్టం. అమెరికా అనుమతి ఇవ్వకపోతే తెలంగాణకు రండి' అని సీఎం సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలను కోరారు.

తెలంగాణలో ఓ ట్రంప్ ఉండేవారు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా విమర్శలు చేశారు. తెలంగాణలో ఒక ట్రంప్ ఉండేవారని, తెలంగాణ ప్రజలు ఆ ట్రంప్‌ను పక్కన పడేశారని ఎద్దేవా చేశారు. ఇష్టరాజ్యంగా పరిపాలన నడిపించే వారు ఎవరైనా ట్రంప్ అవుతారు అని పేర్కొన్నారు. రాత్రి నిద్రలో ఏదైనా ఆలోచన వస్తే.. మరుసటి రోజు ఆర్డర్ ఇవ్వడం చాలా రోజులు నడవదు అని సీఎం విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. నిన్ననే ఢిల్లీ చేరుకున్న సీఎం.. ఈరోజు పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. 'విజన్ తెలంగాణ రైజింగ్ 2047' అంశంపై సీఎం మాట్లాడారు. 'పరిపాలన చెయ్యాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరం. తెలంగాణలో ఓ ట్రంప్ ఉండేవారు. తెలంగాణ ప్రజలు ఆ ట్రంప్‌ను పక్కన పడేశారు. ఇష్టరాజ్యంగా పరిపాలన నడిపించే వాళ్లు ఎవరైనా ట్రంప్ అవుతారు. రాత్రి నిద్రలో ఏదైనా ఆలోచన వస్తే, మరుసటి రోజు ఆర్డర్ ఇవ్వడం చాలా రోజులు నడవదు. ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు అమెరికాకే నష్టం. హార్వర్డ్, స్టాన్ఫోర్డ్ సంస్థలతో మాట్లాడుతాను. అమెరికా కాదంటున్న సంస్థలు ఇండియాకి రావాలి. తెలంగాణకు వెల్కమ్ చెబుతున్నాం. అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. తెలంగాణకు రండి పెట్టుబడులు పెట్టండి' అని సీఎం కోరారు. 'భవిష్యత్ తరాల కోసం అవకాశాలను క్రియేట్ చేయడమే మా ఆలోచన. దేశంలో తెలంగాణ యంగెస్ట్ స్టేట్. 2047 కోసం తెలంగాణ విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. 10 మిలియన్ పీపుల్స్ అర్బన్ ఏరియాలో నివసిస్తున్నారు. సెమీ అర్బన్ ఏరియాలో మాన్యుఫాక్చర్ జోన్‌గా నిర్ణయించాం. తెలంగాణలో అభివృద్ధి జరుగుతోంది. అందుకే 150 కిలోమీటర్ల మేర మెట్రో సెకండ్ ఫేజ్, మూసీ రివర్ డెవలప్మెంట్పై దృష్టి పెట్టాం. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, టెంపుల్‌మసీదుచర్చ్‌గురుద్వారాల నిర్మాణంతో కల్చరల్ కనెక్టివిటీ, 2027 నాటికి హైద్రాబాద్ నగరంలో ఈవీ వెహికల్స్ రానున్నాయి. ఈవీ వెహికిల్ కోసం రాయితీలు ప్రకటించాం' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

పండుగొస్తే.. దండుకోవడమేనా?

మొదటిపేజీ తరువాయి

అదనపు ఛార్జీలు వసూలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పండుగలు వస్తే ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రత్యేక సర్వీసుల పేరుతో పల్లె వెలుగుతో సహా అన్ని బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయడం ప్రయాణికులపై పెనుభారం మోపడమేనని ఆయన అన్నారు. ఈ చర్యతో ప్రజల పండుగ సంతోషాన్ని ప్రభుత్వం దూరం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ప్రజాపీడనే అని పేర్కొన్నారు. అదనంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయకుండా రోజూ తిరిగే బస్సులకే 'పండుగ స్పెషల్' అని బోర్డులు తగిలించి ప్రజలను దోచుకోవడం దారుణమని హరీశ్ రావు ఆరోపించారు. పండుగ వేళ ప్రజలకు సంతోషం లేకుండా చేయడమేనా ప్రజాపాలన అంటే అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అని నిలదీశారు. తక్షణమే ఈ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నేను ఏ పార్టీలో ఉన్నానో స్పీకరే తేలుస్తారు

- **సుప్రీం కోర్టు తీర్పుపై స్పీకర్ తమకు నోటీసులు ఇచ్చారు**
- **నేను సమాధానం ఇచ్చాక నా పార్టీ ఏదో స్పీకర్ తేలుస్తారు**
- **విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమాధానం**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఏ పార్టీలో ఉన్నానో అసెంబ్లీ స్పీకర్ చెప్పాలని వ్యాఖ్యానించారు. హన్మకొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఒక విలేకరి "మీరు ఏ పార్టీలో ఉన్నారు?" అని ప్రశ్నించగా ఆయన పైవిధంగా స్పందించారు. కడియం మాట్లాడుతూ, "ఇందులో దాచుకోవడానికి ఏమీ లేదు. మేం పార్టీ ఫిరాయించామని సుప్రీంకోర్టుకు వెళితే అక్కడ తీర్పు వచ్చింది. ప్రస్తుతం ఆ తీర్పు స్పీకర్ పరిధిలో ఉంది. వారే దీనిపై నిర్ణయం తీసుకోవాలి. స్పీకర్ తమకు నోటీసు ఇచ్చారు. ఆ నోటీసులకు సమాధానం చెప్పిన తర్వాత స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. ఆ తర్వాత స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంది కాబట్టి నేను మాట్లాడదలుచుకోలేదు. నేను పార్టీ గురించి మాట్లాడటం లేదు, ఫిరాయింపుల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. అయితే నేను ఏ పార్టీలో ఉన్నానో స్పీకర్ తేల్చాలి" అని అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళుతున్నామని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని చెరువుల పూడిక తీసి మరమ్మతులు చేసి సాగునీరు అందించినట్లు ఆయన వెల్లడించారు. రేవంత్ రెడ్డి సహకారం వల్లే అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలతోనే ఉంటానని, ప్రజల కోసం పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ 36 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారని, అలా చేర్చుకున్నవారిలో ఇద్దరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు బీఆర్ఎస్‌లో చేరిన వారు ఎవరూ రాజీనామా చేయలేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలకు ఇప్పుడు విలువలు గుర్తుకు వచ్చాయా? అని ఆయన ప్రశ్నించారు.

హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాలతో మాట్లాడతాం

- **ట్రంప్ విధానాలు అమెరికాకే నష్టం చేస్తాయి**
- **అమెరికాను వీడాలనుకునే సంస్థలు తెలంగాణకు రావాలి**
- **తెలంగాణకు వచ్చే సంస్థలకు అన్ని వసతులు కల్పిస్తాం**
- **దేశంలో, రాష్ట్రంలో అంతర్జాతీయ కంపెనీలకు పెట్టుబడులు పెట్టాలి**
- **తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

అంతర్జాతీయ సంస్థలు, ముఖ్యంగా అమెరికాలోని కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ఆహ్వానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించే కొన్ని విధానాలు ఆ దేశానికే నష్టం కలిగించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అక్కడి నుంచి తమ కార్యకలాపాలను మార్చాలనుకునే సంస్థలకు భారతదేశం, తెలంగాణ సరైన గమ్యస్థానమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే సంస్థలు అమెరికాను వీడాలనుకుంటే, వారికి తెలంగాణ స్వాగతం పలుకుతుంది. భారతదేశానికి రండి. ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు. ఇక్కడ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతీయ విద్యార్థులను అమెరికా విశ్వవిద్యాలయాల్లోకి రానివ్వబోమని డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకుంటే, ఆ విశ్వవిద్యాలయాలే భారత్‌కు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి విశ్వవిద్యాలయాలతో కూడా సంప్రదింపులు జరుపుతామని ఆయన తెలిపారు. తెలంగాణకు తరలివచ్చే సంస్థలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం "తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047"ను రూపొందించామని, దీనిని ఈ ఏడాది డిసెంబర్ 9న అధికారికంగా విడుదల చేస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును 70 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్లకు విస్తరిస్తామని, రోజువారీ ప్రయాణికుల సంఖ్యను 5 లక్షల నుంచి 15 లక్షలకు పెంచడమే లక్ష్యమని వివరించారు. సబర్మతీ నది తరహాలో మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును చేపట్టి హైదరాబాద్ రూపురేఖలు మారుస్తామన్నారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించిన ఆయన, వారు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని కోరారు.

మన హైస్కూల్లో రేవంత్ ఫెయిల్

మొదటిపేజీ తరువాయి

ఎంత దుష్ప్రచారం చేసినా జూబ్లీహిల్స్‌లో మూడోసారి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారు. మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ఆయన సతీమణి సునీతమ్మ మీ ముందుకు వచ్చింది. అందరూ ఆమెను ఆశీర్వదించండి అని ప్రజలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నాడు. మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమే. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు. హైదరాబాద్ లోని ఒక్కో నియోజకవర్గానికో మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుంది. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ పోదు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోదు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పోడుచుకున్నట్టు అవుతుంది. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

అంచనాలు లేని వేళ ఖర్చు లెక్కలు ఎలా?

మొదటిపేజీ తరువాయి

ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. "తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్లప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. "ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసిన వెంటనే అధికారికంగా ప్రకటిస్తుంది. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలంగాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని మంత్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్యంగా రైతు సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

జూనియర్ ఎన్టీఆర్‌కు గాయం..

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణ జరుగుతుండగా ఆయన కాలికి స్వల్ప గాయమైంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో కిందపడటంతో గాయమైంది. వెంటనే వ్యక్తిగత సిబ్బంది ప్రైవేటు ఆసుపత్రికి తరలించింది. ఎన్టీఆర్‌కు చిన్న గాయమే అయిందని, అభిమానులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చిత్ర పరిశ్రమ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఎన్టీఆర్ అనారోగ్యంపై వచ్చే ఊహాగానాలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ క్షేమంగానే ఉన్నారని, కంగారు పడాల్సిన అవసరం ఏమీ లేదని ఆయన సన్నిహిత వర్గాలు కూడా చెబుతున్నాయి. ఈ విషయం తెలియడంతో అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

నాపై ఇంటెలిజెన్స్ నిఘా

- **తన కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని వెల్లడి**
- **ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటానోనని ప్రభుత్వంలో ఆసక్తి**
- **నేను ఇప్పుడు ఏం చేయను : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేసి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు. ప్రభుత్వం తనపై నిఘా పెట్టిందని, తన ప్రతి కదలికను ఇంటెలిజెన్స్ వర్గాలు గమనిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాను ఏం మాట్లాడినా రాష్ట్రంలో సంచలనమవుతోందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన కార్యకలాపాలపై ప్రత్యేకం దృష్టి సారించిందని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. తాను ఎక్కడికి వెళుతున్నది, ఏం చేస్తున్నది అనే విషయాలపై నిరంతరం నిఘా కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తాను ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకుంటానోనని ప్రభుత్వంలో ఆసక్తి నెలకొందని, అందులో భాగంగానే ఈ నిఘా ఏర్పాటు చేశారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, తనపై ఎన్ని నిఘాలు పెట్టినా ప్రభుత్వం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ప్రస్తుతానికి ఎలాంటి చర్యలకు పాల్పడబోనని, ఎలాంటి నిర్ణయాలు తీసుకోనని తేల్చి చెప్పారు. తనపై అనవసరంగా దుష్ప్రచారం జరుగుతోందని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, రాజీనామా చేయబోనని, పార్టీ మారనని, కొత్త పార్టీ పెట్టబోనని స్పష్టం చేశారు.

నిధులు సమకూర్చాలన్న మరో ఎమ్మెల్యే వాదనతో ఏకీభవించిన రాజగోపాల్ రెడ్డి

అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన విజ్ఞప్తికి సంబంధించిన ఒక వార్తా కథనాన్ని రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా పంచుకుంటూ ఆయనకు మద్దతు తెలిపారు. యెన్నం చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నానని పేర్కొన్నారు. "మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తించి వ్యవహరించాలి" అని ఆయన పేర్కొన్నారు.

వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

మొదటిపేజీ తరువాయి

వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు. దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్‌ధన్‌ఆధార్‌మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

ఎన్నికల్లో పోటీ చేయని 474 పార్టీలపై ఈసీ వేటు!

- **నిబంధనలు ఉల్లంఘించిన పార్టీలపై ఈసీ కఠిన చర్యలు**
- **రెండో దశలో మరో 474 పార్టీల నమోదు రద్దు**
- **ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడమే ప్రధాన కారణం**
- **రెండు నెలల్లో మొత్తం 808 పార్టీల తొలగింపు**
- **దేశంలో ప్రస్తుతం 2,046 గుర్తింపు లేని పార్టీలు**

నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :

దేశంలో కేవలం కాగితాలకే పరిమితమైన రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కొరడా ఝుళిపించింది. నిబంధనలను పాటించని వందలాది పార్టీలపై కఠిన చర్యలు తీసుకుంది. గత రెండు నెలల వ్యవధిలోనే ఏకంగా 808 రిజిస్టర్ అయి గుర్తింపు లేని రాజకీయ పార్టీల నమోదును రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 9న తొలి దశలో 334 పార్టీల నమోదును ఈసీ రద్దు చేసింది. రెండో దశ చర్యల్లో భాగంగా, శుక్రవారం మరో 474 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఆరేళ్లుగా వరుసగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడం, ఇతర నిబంధనలను ఉల్లంఘించడమే ఈ నిర్ణయానికి కారణమని స్పష్టం చేసింది. తాజాగా తీసుకున్న చర్యలతో కలిపి మొత్తం తొలగించిన పార్టీల సంఖ్య 808కి చేరింది. ఈసీ తాజా ప్రక్షాళనతో, దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపు లేని పార్టీల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ చర్యలతో గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంఖ్య 2,046కి తగ్గింది.

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్

రివిజన్ చేపట్టాలి.

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ.

పెద్దపల్లి,సెప్టెంబర్19(ప్రజా స్వరం):

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఓటర్ల జాబితా ను,2025 ఓటర్స్ జాబితాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002,ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని,ఎస్.ఐ.ఆర్ సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలలో పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించడం జరుగుతుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్,మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈఆర్వో అధికారి,ఏఈఆర్ఓ,డిప్యూటీ తహసిల్దారులు,బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని,ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, కలెక్టరేట్ ఈ విభాగం విజయ్,పర్యవేక్షకులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

22నెలలైనా 22ఇండ్లు కట్టియ్యని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

- సీఎం డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటుపడ్డ మంథని ఎమ్మెల్యే.
- తండ్రి నుంచి ఇప్పటి వరకు నీచ సంస్కృతిని కొనసాగిస్తుండ్లు.
- మీ కుటుంబానికి మాత్రమే అద్దాల మేడలు..పేదోడికి ఇండ్లు వద్దా.
- దసరాలోపు ప్రొసిడింగ్ పత్రాలు ఇచ్చి ఇండ్లకు ముగ్గులు పోయించాలే.
- ఇప్పటికైనా 420అబద్ధాల హమీల చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ కళ్లు తెరువాలే.
- ఎన్ని కుట్రలు కుత్రంతాలు చేసినా చివరి శ్వాస వరకు పోరాటం చేస్తా.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

మంథని/సిద్దపల్లి,సెప్టెంబర్19(ప్రజా స్వరం):

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథనిఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ ఎన్నికై 22నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో 22నెలల్లో22ఇండ్లను మంథని ఎమ్మెల్యే కట్టియ్యలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 90శాతానికి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీల్లోని పేద వరకు 420హమీల చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏనాడు న్యాయం చేయాలేదన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇండ్లు మంజూరీ చేస్తే ఇక్కడ మాత్రం 1400పై చిలుకు మాత్రమే మంజూరీ చేశారని, పక్కనే ఉన్న పెద్దపల్లిలో పూర్తి స్థాయిలో మంజూరీ చేశారని, రామగుండం నియోజకవర్గంలో కార్పోరేషన్ మినహా అన్ని మండలాల్లో మంజూరీ చేశారన్నారు. 22నెలల దగ్గర పడుతున్నా మానీఫెస్టో చైర్మన్ నిద్రపోతూ సీఎం రేవంతరెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటుపడ్డాడని ఎద్దేవా చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో త్వరగా పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు సాయం చేస్తూ పూర్తి చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు. నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్ ప్రతిపక్ష పాత్ర పోషించనీయకుండా తండ్రి నుంచి ఇప్పటి వరకు నీచమైన సంస్కృతిని కొనసాగిస్తున్నాడని, ఇప్పటి వరకు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు విలేజ్‌లను కలుపుకుని 1341ఇండ్లకు మంజూరీ పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 22నెలల్లో పూర్తి చేయని మంథని ఎమ్మెల్యే రాబోయే మూడేళ్లలో ఎన్ని పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తమకు జవాబు చెప్పకపోయినా సమాజానికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 1400, 1500ఇండ్లు మంజూరీ చేస్తే వాటిని అన్ని పూర్తి చేశామని, సమయం సరిపోక అక్కడక్కడ కొన్ని మిగిలిపోయాయని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఐదు శాతం పూర్తి చేయకుండా ఇంత పెద్ద సమాజాన్ని వాడుకుని అందలం ఎక్కారని, దుద్దిళ్ల కుటుంబం ఒక్కటే అద్దాల మేడల్లో ఉంటే పేదోళ్లకు ఇండ్లు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. దేశ విదేశాల్లో అద్దాల మేడలతో పాటు హైదరాబాద్‌లో తన తమ్ముడికి నాలుగు ఆఫీస్‌లు పెట్టించి అక్కడి నుంచే కలెక్షన్‌లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు పూర్తి చేశారో ఎన్ని గృహ ప్రవేశం చేశారో సమాదానం చెప్పకుడా ప్రతి రోజు తమపై ఎలా దాడులు చేయాలే పుట్ట మధును ఎలా నిలువరించి అంతం చేయాలనే ఆలోచన తప్ప చిత్తశుద్ధితో పని చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ నియోజకవర్గంలో మానీఫెస్టో కమిటి ఛోర్‌మెన్‌గా ఉండి ఛోర్‌మెన్ వ్యవస్థనే కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణాలో దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుందని ప్రతి శుభకార్యాలు మొదలు పెట్టే ఆనవాయితీ ఉంటుందని,ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ధ ఉంటే ఈ దసరాకు ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసి ఇండ్లకు ముగ్గు పోయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బారత దేశంలో అధికారంలో ఉన్న వాళ్లు ప్రజలకు అన్ని పథకాలు అందించాలని, ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకు సాయం చేసే విధంగా ప్రతిపక్ష పాత్రను పోషించాలని ప్రజాస్వామ్యదేశంలోమనం రాసుకున్నట్లుగా తన చివరి శ్వాస ఉన్నంత వరకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మెడలు వంచి కళ్లు తెరిపించి నియోజకవర్గంలో అధికశాతం ఉన్న జనాబాకు సాయం చేయించే క్రమంలో ఎక్కడా వెనుకడుగు వేయనని తేల్చి చెప్పారు. అదే రీతిలో ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబమైన మీడియా ప్రజల పక్షాల ప్రతిపక్షంలో నడువాలని, మీరు పెట్టుకునే స్టేటస్‌లు గొప్పగా ప్రజాస్వామ్యానికి కళ్లు తెరిపించే విధంగా ఉండాలని హితవు పలికారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తన చివరి శ్వాస వరకు పోరాటం చేస్తూ దుద్దిళ్ల కుటుంబ నీతిమాలిన చర్యలు, ఇంత పెద్ద సమాజాన్ని వాడుకుని మోసం చేస్తున్న తీరు, ఒక్క పని చేయకుండా మంచోడిలా చెలామణి అవుతున్న తీరును ప్రజలకు, ఈ సమాజానికి అర్థం అయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలి..

- లేదంటే సమ్మెకు వెళతాం: సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్
- సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా
- కమిషనర్ లేకపోవడంతో ఇన్ వార్డులో ఇచ్చిన మెమోరాండం

శామీర్ పేట సెప్టెంబర్ 19(ప్రజాస్వరం)

కార్మికులకు రావలసిన మూడు నెలల జీతాన్ని వెంటనే ఇవ్వాలని లేదంటే సమ్మెకు వెళ్తామని సిఐటియు మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం సిఐటియు మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మున్సిపల్ ఎదుట తమ జీతాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు గత మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని వారు ఇంటి అద్దెలు కట్టుకోలేక, కుటుంబాన్ని పోషించుకోలేక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేవలం వేతనాలపైనే ఆధారపడి ఎన్నో కార్మికుల కుటుంబాలు జీవిస్తున్నాయని 3నెలలు నుంచి జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు రావాల్సిన మూడు నెలల జీతాలు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులను అరెస్ట్ ను

సీఐటీయూ ఖండిస్తుంది

- అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులను అరెస్ట్ ను సీఐటీయూ ఖండిస్తుంది: మేడ్చల్ జిల్లా సీఐటీయూ కోశాధికారి ఉన్నికృష్ణన్

శామీర్ పేట సెప్టెంబర్ 19(ప్రజాస్వరం)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అంగనవాడి యూనియన్ జిల్లా కార్యదర్శి బి శోభారాణి, మేడ్చల్ ప్రాజెక్ట్ నాయకులు అంగన్వాడి వర్కర్లను, పోలీసులు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుతున్న ప్రజా పరిపాలన ప్రజావాణి కార్యక్రమంలో తమ బాధను చెప్పుకోవడానికి వెళ్తున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ ప్రాజెక్ట్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజా పరిపాలనకు నిదర్శనమా అని ప్రశ్నించారు?? ప్రజలకు సమస్య ఉన్నప్పుడు గత ప్రభుత్వం పెట్టిన గోడని కూలగొట్టిందని గొప్పగా చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు??

అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో మెమోరాండం ఇవ్వడానికి వస్తున్నామని తెలుసుకున్న గవర్నమెంట్ శుక్రవారం ఏ కార్యక్రమం లేకుండానే అంగన్వాడీ టీచర్లను హెల్పర్స్ ను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ ఖండిస్తున్నామన్నారు.

ప్రజా పాలనా అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఇలాంటి చర్యలకు పాల్పడడం ఎంతవరకు సరైనది అని కాంగ్రెస్ గవర్నమెంట్ ని ప్రశ్నిస్తున్నామన్నారు ??

ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు తమ సమస్యల గురించి విన్నవించడం పోరాడడం పాపమా నేరమా ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఇలాంటి దారుణాలను వ్యతిరేకించాల్సిన అవసరం లేదా పీఎం శ్రీవిద్యను ప్రతీకరణ చేసి అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయి కానీ ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని యూనియన్లు అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుకోవడం తప్ప ఇలాంటి కార్యక్రమాలు వర్కర్ల పట్ల ప్రభుత్వానికి ఉన్న సాన్నిహిత్యాన్ని తెలుపుతాయి. ఈ పరిస్థితులను, ఈ నిర్ణయాలను ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే పోరాటం తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

సింగిరెడ్డి మాధవ రెడ్డి16వ వర్ధంతి..

- నివాళులు అర్పించిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బిమిడి జైపాల్ రెడ్డి

శామీర్ పేట సెప్టెంబర్ 19(ప్రజాస్వరం)

స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ ఉద్యమకారులు సింగిరెడ్డి మాధవ రెడ్డి 16 వ వర్ధంతి కార్యక్రమం ఈరోజు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లిలో మాధవరెడ్డి చౌరస్తాలో ఉన్న వారి విగ్రహం వద్ద మాధవ రెడ్డి కుమారుడు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్ ,మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్లు ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొని సింగిరెడ్డి మాధవ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,ఆయన సేవలను కొనియాడారు.

నర్సిపురం పాఠశాల పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

మన్యం జిల్లా : సెప్టెంబర్ 19 (ప్రజాస్వరం)

పార్వతీపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సిపురంలో 2020 21 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పాతిన రామకృష్ణ ఈ సంవత్సరం నీట్లో ర్యాంక్ సంపాదించి ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం జాయిన్ అయిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 6 నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఆంధ్ర మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థిగా స్థానం పొందడం అభినందనీయమని పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు నల్ల బాలకృష్ణ ఈ సందర్భంగా రామకృష్ణను అభినందించారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం తన లక్ష్యాన్ని నెరవేరడానికి ఉపయోగపడిందని వైద్య విద్యార్థి రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు వెంకట నాయుడు విజయ బి వి ఆర్ కె ఎమ్ నాయుడు మురళీకృష్ణ, విద్యార్థులు తల్లిదండ్రులు నర్సిపురం మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

చిన్న మేరంగి హాస్పిటల్‌నీ
కలెక్టర్ అసస్మృతిక తనిఖీ

- హాస్పటల్లో రోగుల వివరాలు ను పరిశీలించిన కలెక్టర్' ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు

మన్యం జిల్లా : సెప్టెంబర్ 19(ప్రజాస్వరం)

జియ్యమ్మవలస మండలం : చినమేరంగిలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అందుతున్న వైద్య సదుపాయాలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి డి సి హెచ్ ఎన్ డాక్టర్ నాగభూషణరావు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

అడ్డాపుశీల వద్దగల టిడ్కో ఇళ్లను పరిశీలించిన
కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన్యం జిల్లా : సెప్టెంబర్ 19 (ప్రజాస్వరం) పార్వతీపురం:

కాల పరిమితి సమీపించి... శిథిలావస్థకు చేరితే గాని టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఇచ్చేలా లేరని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు . శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతిపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీశంకరరావు తదితరులు పార్వతీపురం మండలంలోని అడ్డాపుశీల గ్రామం వద్ద గల టిడ్కో ఇల్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు గత ఎనిమిది ఏళ్లుగా టిడ్కో ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు వైసిపి, కూటమి ప్రభుత్వాలు నిరాశను మిగిల్చాయన్నారు . టిడ్కో గృహాల విషయంలో వైసిపి, కూటమి ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సాధ్యమన్నారు. 2017లో అధికారంలో ఉన్న టిడిపి ప్రవేశపెట్టిన టిడ్కో గృహాలు ఇప్పటివరకు లబ్ధిదారులకు అందకపోవడం బాధాకరమన్నారు . అప్పటి టిడిపి, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి, ఇప్పటి కూటమి పాలకులు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టే పరిస్థితి లేదని ఆరోపించారు. సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశతో ఉన్న పార్వతీపురం, సాలూరు పట్టణాలకు చెందిన టిడ్కో లబ్ధిదారులకు సొంతింటి కల ఎప్పటికీ నెరవేరుతుందోనని అనుమానం వ్యక్తం చేశారు. పార్వతీపురానికి 1104, సాలూరుకు 1440 టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు. వాటికోసం లబ్ధిదారుల నుండి కొంత మొత్తం డీడీలు రూపంలో లబ్ధిదారుని వాటా కూడా వసూలు చేసినట్లు తమకు తెలిసిందన్నారు . మంజూరు చేసిన ఇళ్లలో కొన్ని రద్దు చేశారన్నారు. రద్దు చేసిన వారికి ఇప్పటివరకు డీడీలు చెల్లించలేదన్నారు. దీంతో వారు కూడా ఇల్లు కోసం ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. అలాగే పార్వతీపురంలోని టిడ్కో గృహాల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. డ్రైన్లు, రక్షణ గోడలు, పైప్ లైన్ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. సాలూరులో గృహాల సముదాయం నిర్లక్ష్యానికి గురైందన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు తగు సమాధానమిచ్చే వారు కరువయ్యారన్నారు. టిడ్కో గృహాలు విషయంలో అధికారులకు, పాలకులకు చిత్తశుద్ధి లోపించిందన్నారు. తక్షణమే టిడ్కో గృహాలు విషయమై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి లబ్ధిదారులకు స్పష్టతనిచ్చి న్యాయం చేయాలన్నారు. దీనిపై కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ సందడి

దౌల్తాబాద్ సెప్టెంబర్ 19(ప్రజాస్వరం) :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఫ్రెషర్స్ పార్టీ ఘనంగా జరిగింది. సీనియర్ విద్యార్థులు కొత్తగా అడుగుపెట్టిన జూనియర్లకు ఆతిథ్యం ఇస్తూ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సంగీతం, నృత్యం, నాటికలు, వినోదాత్మక ఆటలతో వేదిక కళకళలాడింది. ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్రెషర్స్ తమ ప్రతిభను ప్రదర్శించి అందరి మెప్పు పొందారు. చివరగా డీజే మ్యూజిక్‌తో విద్యార్థులు ఉత్సాహంగా నృత్యం చేసి సందడిని మరింత పెంచారు. సీనియర్స్ జూనియర్స్ మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొనగా "కలిసి ముందుకు సాగుదాం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

తెలంగాణలో 12,452 పోలీసు ఉద్యోగాల
భర్తీకి కసరత్తు

- నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త
- పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు
- మొత్తం 12,452 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తింపు
- అత్యధికంగా సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 8,442
- ప్రభుత్వానికి ఖాళీల వివరాలు సమర్పించిన పోలీస్ శాఖ

తెలంగాణ బ్యూరో సెప్టెంబర్ 19(ప్రజాస్వరం):

తెలంగాణలోని నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పోలీస్ శాఖలో భారీ సంఖ్యలో ఖాళీలను భర్తీ చేసేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో కలిపి మొత్తం 12,452 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు పోలీస్ శాఖ తమ విభాగంలోని ఖాళీల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పోలీస్ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖకు అందించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలో ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాల్సిన పోస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటిలో అత్యధికంగా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ విభాగంలో 8,442 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో ఆర్‌మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్ పోస్టులు 3,271 ఉన్నాయి. ఈ రెండు కేటగిరీలలోనే దాదాపు 11 వేలకు పైగా ఖాళీలు ఉండటంతో, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతకు ఇది గొప్ప అవకాశంగా మారనుంది.

కానిస్టేబుల్ పోస్టులతో పాటు సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) స్థాయి ఉద్యోగాలు కూడా గణనీయ

సంఖ్యలో ఉన్నాయి. సివిల్ ఎస్సై కేటగిరీలో 677, ఏఆర్ ఎస్సై కేటగిరీలో 40, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టీజీఎస్‌పీ) విభాగంలో 22 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని నివేదికలో పేర్కొన్నారు. శాఖలవారీగా ఖాళీలపై దృష్టి సారించిన ప్రభుత్వం, వీలైనంత త్వరగా ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు చేపట్టింది. ఎన్నికల సమయంలో ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, లక్షల కొలువులు భర్తీ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో, ఆలస్యం అవుతోందన్న విమర్శలు వస్తున్న తరుణంలో, ఈ భారీ పోలీస్ రిక్రూట్‌మెంట్ ప్రకటన నిరుద్యోగుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే అధికారిక ప్రకటన వెలువడే

బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

హన్మకొండ సెప్టెంబర్ 19(ప్రజాస్వరం):

కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను జాతిపిత చేయాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు, నిపుణులతో కమిటీ వేసి చర్చిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బిసిలకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదం రజనీ కుమార్, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

దౌల్తాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాస్వరం :

యువత రాజకీయాల్లోకి సమాజంలో మార్పుకు నాంది పలకాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి పేర్కొన్నారు. అఖిలా రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుబ్బాకలో నిర్వహించ తలపెట్టిన రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన పలువురు నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజ సేవలో ముందుకు సాగడానికి రాజకీయాలు ఒక సరైన వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. దానికి సంబంధించిన మెలకువలను నేర్పించాలని ఉద్దేశంతో యువకులకు అఖిలరాజు ఫౌండేషన్ శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకొని రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. దేశ జనాభాలో యువత ఎక్కువ మొత్తంలో ఉన్నప్పటికీ రాజకీయాలకు దూరంగా జీవనం గడుపుతున్నారని, ఇలాంటి పరిస్థితి మారడానికి ఈ శిక్షణా శిబిరం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు శంభు లింగం గణేష్, దొమ్మాట నవీన్ అల్వాల నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు గుడ్‌న్యూస్.. I &PR కార్యాలయంలో
ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ సెప్టెంబర్ 19(ప్రజాస్వరం):

నల్గొండ జిల్లా నిరుద్యోగులకు గుడ్ న్యూస్ లభించింది. పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారి, పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ త్రిపాఠి ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులకు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై పని చేయాలని ఆమె తెలిపారు. మార్చి 31, 2026 వరకు పని చేయాలని కలెక్టర్ త్రిపాఠి తెలిపారు. ఒక సహాయ పౌర సంబంధాల అధికారి, ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో గ్రాఫర్) అవుట్ సోర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఏపీఆర్‌వో పోస్ట్‌కు దరఖాస్తు చేసే వారికి జర్నలిజం/పబ్లిక్ రిలేషన్స్‌లో డిగ్రీ లేదా డిప్లొమాతో పాటు ఏదైనా సబ్జెక్ట్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, డిజిటల్ మీడియా, ఏఐ టూల్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె చెప్పారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో గ్రాఫర్)గా పని చేసేందుకు ఏదైనా సబ్జెక్టులో బ్యాచ్‌లర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ శిక్షణ సంస్థ సినీ ఫోటోగ్రఫీలో జారీ చేసిన డిప్లమా లేదా గుర్తించబడిన సమాన అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు నెలకు రూ. 36,750, పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో గ్రాఫర్) పోస్ట్‌కు నెలకు రూ. 27,130 రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పై పోస్టుల్లో మార్చి 31, 2026 వరకు పని చేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 25లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పూర్తి వివరాలతో అన్ని ధ్రువపత్రాలను జత చేస్తూ వారి దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరగదని ఆమె స్పష్టం చేశారు. జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని త్రిపాఠి వెల్లడించారు.

తెలివిగా వాగును దాటిన వృద్ధురాలు.. అవగాహన లేక గల్లంతైన యువకుడు..!

హైదరాబాద్ సెప్టెంబర్ 19(ప్రజాస్వరం):

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మరోసారి వాన ముంచెత్తింది. దాంతో మూసీ నదికి వరద పోటెత్తింది. దిగువన ఉన్న వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. యాదాద్రి జిల్లాలో మూసీ నది అనుబంధంగా ఉన్న వాగులు ఉధృతిగా ప్రవహిస్తుండడంతో లో లెవెల్ బ్రిడ్జిలపై వరద ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. ప్రయాణం ప్రమాదంగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు వద్ద చిన్నేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. రోడ్డుపై వరద ప్రవాహం పెరిగింది. ఓ 80 ఏళ్ల వృద్ధురాలు వరదను అంచనా వేసుకుంటూ.. వరద ఉధృతిని తట్టుకుని వాగు ప్రవాహాన్ని దాటింది. ఆమె వెనకాలే 23 ఏళ్ల యువకుడు వరద ఉధృతిని దాటే ప్రయత్నం చేశాడు. సునాయాసంగా ఆమె వాగును దాటి వెళ్లగా.. అతడు మాత్రం వరద అంచనా వేయలేక బలైపోయాడు. వరద ఉధృతికి కొట్టుకుపోయాడు. ఇదంతా అక్కడ అందరూ చూస్తుండగానే జరిగిపోయింది. కళ్ళ ముందే యువకుడు కొట్టుకు పోతుంటే...కాపాడే సాహసం కూడా చేయలేక పోయారు స్థానికులు. దాంతో యువకుడు గల్లంతై పోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. బాధితుడు హైద్రాబాద్ లోని నాచారం కు చెందిన గుండె నరేష్ గా గుర్తించారు. గల్లంతైన నరేష్ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.

నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్

- **జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**

వికారాబాద్, సెప్టెంబర్ 19(ప్రజా స్వరం):

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా మరియు టీమ్ అధికారులు తాండూరు పట్టణంలో నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్ విక్రయిస్తున్న దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహించి భారీగా నకిలీ సరుకును స్వాధీనం చేసుకో కోవడం జరిగింది. ఈ దాడుల్లో నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యాపారులను అధికారులు గుర్తించారు.తాండూర్ పట్టణం లో మణికంఠ కిరాణా షాప్ యజమాని పి. వీరన్న షాప్ లో మొదట టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా కల్తీ అల్లం వెల్లుల్లి లభించగా అతనిని అదుపులోకి తీసుకోని విచారించగ హైదరాబాద్ అసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీమ్ దెగ్గర తీసుకుంటున్నట్లు చెప్పగా అతనిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఎ 1)ఇమ్రాన్ సలీం: హైదరాబాద్‌లోని ఆసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీం అనే వ్యక్తి వద్ద సుమారు 166 కిలోల నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 5 కిలోల బాటిళ్లు 32, 1 కిలో బాటిళ్లు 6 ఉన్నాయి. అదనంగా 30 కిలోల కల్తీ అల్లం రెండు బస్తాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
ఎ 2) పి. వీరన్న: , ఎస్‌బిఐ సమీపంలో మణికంఠ కిరాణం యజమాని పి. వీరన్న వద్ద 30 కిలోల నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్ లభించింది. ఇందులో 500 గ్రాముల బాటిళ్లు 38, 200 గ్రాముల బాటిళ్లు 48, మరియు 100 గ్రాముల బాటిళ్లు 25 ఉన్నాయి. మొత్తం 196 కిలోల నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్ తో పాటు, 60 కిలోల పాడైన అల్లం ముడిసరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నకిలీ పేస్ట్ లో హానికరమైన రసాయనాలు, కృత్రిమ రంగులు వాడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ నకిలీ పేస్ట్ ను ఆహార పదార్థాల్లో వాడడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని అధికారులు తెలిపారు.పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి విచారణ నిమిత్తం తాండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ నకిలీ సరుకు ఎక్కడ తయారు అవుతుంది, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటువంటి నకిలీ ఉత్పత్తులను నివారించడానికి భవిష్యత్తులో కూడా దాడులు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలియజేయడం జరిగింది

రైతులను అందుకోండి....

- **రాయిన్ పల్లి నీటి పంపింగ్ ద్వారా 2500 ఎకరాల సాగు...**
- **దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి మరమత్తులు ప్రారంభించాలి..**
- **లేనిపక్షంలో ధర్నా చేస్తాం.....**
- **బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి...**
- **కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీ అర్ ఎస్ నాయకులు....**

మెదక్ సెప్టెంబర్ 19 (ప్రజా స్వరం)

వరద వల్ల ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లా లో 6 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇందులో అదనపు భాగం వరి ఉందన్నారు. ఈ వర్షాల వల్ల మక్త భూపతిపూర్ బ్రిడ్జి కొట్టుకుపోయిందని, వర్షాలు తగ్గిన బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో 7 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరద ప్రవాహం వల్ల రాయిన్ పల్లి వద్ద దోనె కొట్టుకుపోవడం జరిగిందని, వచ్చే సీజన్ లో పంట పండించే 2 వేల ఎకరాలకు రైతులు ఆవేదన గురవుతున్నారని నీరు వృథాగా పోకుండా మోటార్ల సహాయంతో నీటిని పైకి పంపినట్లయితే 2 వేల ఎకరాలు సాగు కు ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా లో వరద ల వల్ల కొట్టుకుపోయిన బ్రిడ్జి, రోడ్లు మరమత్తులు చేసేందుకు ఇప్పటికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాలకు 10 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వరదల వల్ల మరమత్తులు వెంటనే ప్రారంభించనట్లయితే బీ అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ కౌన్సిలర్స్ కిషోర్, ప్రభురెడ్డి, అకిరెడ్డి కృష్ణ రెడ్డి, గడ్డమీద కృష్ణ గౌడ్, మాజీ సర్పంచులు మోహన్, పార్టీ నాయకులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్ట్ పై నాలుగు కేటగిరీలుగా డేటాను పూర్తి

- **జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

వికారాబాద్, సెప్టెంబర్ 19(ప్రజా స్వరం):

కేటగిరీల వారిగా ఓటర్ల వివరాలను సెప్టెంబర్ 24 లోపు నివేదికలను సమర్పిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం ఓటరు జాబితా కేటగిరీలపై చేపట్టాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తాసిల్దార్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ పలు సూచన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియపై, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, కేటగిరీల వారిగా చేపడుతున్న అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్ లకు వివరించారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకొని 2025 వరకు నాలుగు కేటగిరీలుగా డేటాను పూర్తి చేసేందుకు పనులు చేపట్టడం జరిగిందని గడువులోగా పూర్తి సమాచారాన్ని కేటగిరీల వారిగా సమాచారాన్ని రూపొందించి 2026 ఎస్ఐఆర్ కు సమర్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మంగీలాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తాసిల్దార్ లు లక్ష్మీనారాయణ, రవీందర్ లు పాల్గొన్నారు.

చెట్టుకొమ్మ విరిగిపడి చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యాని

తాండూరు, సెప్టెంబర్ 19(ప్రజా స్వరం):

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండగా సుశాంత్ అనే విద్యార్థి పై చెట్టు కొమ్మ అకస్మాత్తుగా విరిగి తలపై పడి, తలకు తీవ్ర గాయమైంది. దీంతో విద్యార్థిని హైదరాబాద్ లోని ఆలివ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు . ఈ విషయం తెలుసుకుని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించారు. చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం విద్యార్థి సుశాంత్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే సూచించారు.

కక్షపూరిత రాజకీయాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు

- **అధికార పార్టీ తో పోరాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకుఆనంద్**
- **శభాష్ అంటూ అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

వికారాబాద్, (ప్రజా స్వరం):

హైదరాబాద్ లో శుక్ర వారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ను వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజాపాలనను గాలికి వదిలేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో కక్ష పూరిత రాజకీయాలకు పూనుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులపైన అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందనే విషయంతో పాటు పలు ముఖ్యమైన విషయాలను మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పనితీరును కొనియాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలను మరింత గట్టిగా ఎదురించాలని కేటీఆర్ సూచించారు. అక్రమ కేసులను న్యాయ నిపుణుల అభిప్రాయం తో ఎదుర్కోవాలని అన్నారు. వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆనంద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు.తన నియోజకవర్గ ప్రజల పట్ల బాధ్యత మరియు చిత్తశుద్ధి కలిగిన నాయకుడిగా.. ప్రతిపక్షంలో ఉండి కూడా నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆనంద్. ఉన్నత విద్యావంతుడై సుఖమయ జీవనం సాగించే అవకాశం ఉన్నప్పటికీ ప్రజా సేవ మీద మమకారంతో ప్రజల కోసం శ్రమటోర్చి కష్టపడుతున్న వ్యక్తి. ప్రజా స్వామ్య వ్యవస్థలో తనకు ప్రజలు అప్పచెప్పిన *ప్రతిపక్ష బాధ్యతలను అద్భుతంగా నిర్వహించడమే కాకుండా ప్రజా సంక్షేమం కోసం, వారి సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఆనంద్. వికారాబాద్ నియోజకవర్గంలోని తన బృందంతో పాటు ఎప్పటికప్పుడు కొత్త నాయకులను తయారు చేసుకుంటూ సమన్వయంతో ముందుకెళ్తున్న నాయకుడు ఆనంద్.బీ ఆర్ ఎస్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ రాష్ట్ర ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి మరియు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ వినూత్న రీతిలో నిరసనలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయడంలో గొప్ప పాత్ర పోసిస్తున్న ఆనంద్.

ప్రతి ఒక్కరు పర్యావరణ
పరిరక్షణ తోడ్పడాలి..

మెదక్ సెప్టెంబర్ 19 (ప్రజా స్వరం)భారత ప్రభుత్వం సహకారం తో సేవా పర్వ్ అవగాహన కార్యక్రమం మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమలై యూనివర్సిటీ ప్రొఫెసర్ శెంతిల్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించి గాలి కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు గాలిని కాలుష్యం చేయవద్దని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని అన్నారు. పర్యావరణ కాలుష్యానికి మానవుడే ప్రధాన కారణమని తెలిపారు. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి, విశ్వనాథం,యం. వినోద్ కుమార్, ఎన్. శోభారాణి, సుబ్రమణ్యం, చక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరి డ్యాన్స్ స్టూడియో నుండి... ఈటివి డి20 షో కు 12పిల్లలు ఎంపిక

- **మాస్టర్ సౌమ్య రాజేష్...**

శామీర్ పేట సెప్టెంబర్ 19(ప్రజాస్వరం)

తూముకుంట సిరి డ్యాన్స్ స్టూడియో నుండి 12మంది పిల్లలు ఎపికైనట్లు స్టూడియో నిర్వాహకులు సౌమ్య, రాజేష్ తెలిపారు. శుక్రవారం తుంకుటలోని స్టూడియోలో కొరియో గ్రాఫర్ శషి మాస్టర్ మాట్లాడుతూ తెలంగాణ నుండి స్థానిక ప్రజలనుండి, యువ ప్రతిభ కలిగిన పిల్లలకు సువర్ణఅవకాశం కల్పిస్తుందని ఈ అవకాశం చుట్టు పక్కన ఉండే విద్యార్థులు వినియోగించుకోవాలనీ ఆయన అన్నారు. ఈ స్టూడియో నగరానికి దగ్గర తూముకుంట నుండి దేవరయంజల్ వెళ్ళే దారిలో ఉంటుందని తెలిపారు, ఈ స్టూడియోలో ఒక్కో విద్యార్థికి కేవలం నెలకు 1200 నుండి ప్రారంభం మాత్రమే ఉంటుందని వారు పేర్కొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు....

మెదక్ సెప్టెంబర్ 19 (ప్రజా స్వరం) బాల్య వివాహాల నుండి విముక్తులైన పిల్లలు, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాల పైన అవగాహన మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా బాలల సంక్షేమ సమితి మహిళా శాఖ, విజన్ సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపిఓ కరుణశీల మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే వాటి వల్ల పిల్లల కలిగే నష్టాలు అవి శారీరకంగా మానసికంగా తర్వాత ఆర్థికంగా కెరియర్ పరంగా ఏ విధంగా నష్టం జరుగుతుందో సుదీర్ఘంగా వివరించారు. బాల్య వివాహాల వల్ల కుటుంబ భారాన్ని పిల్లల భారాన్ని పోషణ భారాన్ని వ్యక్తిగత ఇబ్బందులను ఏ విధంగా బాలలు ఏ విధంగా ఎదుర్కొంటారు అనే దానిపై తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఉప్పలయ్య, విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్లాన్ ఇండియా అధికారులు సుజాత రాయి రాహుల్, విజన్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు యాదగిరి సంజీవ్, జిల్లా బాలల సంక్షేమ సమితి సిబ్బంది చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

రబీ సీజన్ వరి దాన్యమును నిర్ణీత గడువులోగా ఎఫ్ సి ఐ కి అందించాలి.

- **మిల్లు యజమానులకు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యనాయక్ ఆదేశం.**

వనపర్తి,సెప్టెంబర్ 19 (ప్రజాస్వరం): రబీ సీజన్ 202425 ధాన్యం నిర్ణీత గడువుగా సేకరణ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను నిర్ణిత గడువులో ఎఫ్.సి.ఐ కి అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు శుక్రవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామ పరిధిలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, సురక్ష రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రబీ 202425 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను వేగవంతం చేయాలని ఆయన మిల్లర్లకు సూచించారు.

వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో మిల్లింగ్ మరియు సీఎంఆర్ డెలివరీ అనేది ఒక కీలకమైన దశ అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యాన్ని ఎఫ్.సి.ఐ. గోదాములకు తరలించాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రక్రియలో జాప్యం జరిగితే ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. సకాలంలో సీఎంఆర్ డెలివరీ చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే మిల్లర్లు కూడా తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, మరియు ఇప్పటివరకు డెలివరీ చేసిన బియ్యం వివరాలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డిప్యూటీ మేనేజర్ జగన్ మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ సైతం పాల్గొన్నారు. ధాన్యం సేకరణ మరియు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించడంలో వారి పాత్ర ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ వివరించారు. సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ డెలివరీలలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మరియు రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం చాలా అవసరమని, దీనివల్ల సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఫుడ్ కోర్ట్ తొలగింపు హేయమైన చర్య

- **స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా షాపులు తొలగించడం చాలా బాధాకరం**
- **మేయర్ , కమిషనర్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని, పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడితే**
- **తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయి**
- **అవసరమైన మేరకు రెంట్స్ ఫిక్స్ చేసి, గుర్తింపు కార్డులు ఇచ్చి, చట్టబద్ధంగా సపోర్ట్ చేయాలి**
- **పేద ప్రజలకు అన్యాయం జరిగితే సహించేదే లేదు**
- **దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్**

జైలురోడ్డు,సెప్టెంబర్ 19(ప్రజాస్వరం): స్థానిక ఎమ్మెల్యేకు తెలియపరచకుండా ఎంతో కాలం నుంచి జీవనోపాధి చేసుకుంటూ జీవిస్తున్న పేద కుటుంబాల షాపులను తొలగించడం హేయమైన చర్యగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

దక్షిణ నియోజకవర్గం జైలు రోడ్లో నిర్వహిస్తున్న ఫుడ్ కోర్ట్ ను తొలగించాలనుకునేటప్పుడు స్థానిక ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వాలని కనీస బాధ్యత జీవీఎంసీ అధికారులకు లేదా అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

మేయర్, జీవీఎంసీ కమిషనర్ వాళ్లే కౌన్సిల్లో పెట్టి వాళ్లే డిసైడ్ అయ్యి ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ అన్యాయంగా ఫుడ్ కోర్ట్ షాపులు తొలగించడాన్ని తీవ్రంగా వంశీకృష్ణ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఏళ్ల తరబడి నిర్వహించుకుంటున్న దుకాణాలు తొలగించడానికి తప్పుబడుతూ వ్యతిరేకించారు. స్థానిక ఎమ్మెల్యే అయిన తనకు తెలియకుండా ఫుడ్ కొట్టు తొలగించాలనే అంశాన్ని కౌన్సిల్లో పెట్టి తీర్మానం చేయడం కాదని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలకి సమాచారం ఇచ్చే మళ్లీ తీర్మానం పెడితే తీర్మానం ప్రవేశపెడితే ఫుడ్ కోర్టు నిర్వహించేలా తీర్మానాన్ని గెలిపించుకునే బాధ్యత తీసుకుంటామన్నారు. స్థానిక ఎమ్మెల్యేలకు తెలియకుండా జీవీఎంసీ మేయర్, కమిషనర్ చేసే ఇలాంటి దుర్మార్గమైన చర్యలు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా వ్యాపారాలన్నీ తీసేస్తే రోడ్డును పడ్డ పేద ప్రజలు ప్రభుత్వాన్ని నిందిస్తారే తప్ప మేయర్నో కమిషనర్ కు కాదని గుర్తు చేశారు. మేయర్ కమిషనర్ దుందుడుకు చర్యల వల్ల ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న నగరాల్లో నైట్ ఫుడ్ ప్రాముఖ్యత ఎంతో ఉందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. హైదరాబాద్ విజయవాడ వంటి నగరాల్లో కూడా నైట్ ఫుడ్ కోర్టులు సామాన్యులకు మధ్యతరగతిలకు తక్కువ ధరలకే ఆహారం అందిస్తున్నాయని చెప్పారు. అటువంటి నగరాలకు తక్కువ కాకుండా ఉన్న విశాఖలో నైట్ ఫుడ్ కోర్ట్ లు ప్రాముఖ్యత ఉందా లేదా అని ప్రశ్నించారు. ఐటీ రంగంగా కూడా అభివృద్ధి చెందుతున్న నగరంలో జైల్ రోడ్డు నైట్ ఫుడ్ కోర్ట్ లోకి ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు.

మిడ్ నైట్ ఎంతోమంది నగర ప్రజలు ఫుడ్ కోర్ట్ కు వస్తున్నారు. అందుబాటు ధరల్లో అన్ని రకాల ఫుడ్స్ ఐటమ్స్ తో కలకలలాడుతూ నగర ప్రజలు చాలా సంతోషంగా ఫుడ్ ను ఎంజాయ్ చేస్తున్నారు. ఫుడ్ కోర్ట్ ద్వారా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నప్పటికీ మేయర్,కమీషనర్ ఒకరి మీద ఒకరు చెప్పుకుని, ఇలాంటి దుర్మార్గమైన చర్యలు చేయడం చాలా బాధాకరం. సమాజంలో ఎక్కడైనా నిరు పేదలు మీద బలవంతంగా, అన్యాయం చేయడం దుర్మార్గం గా భావిస్తాననీ ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైతే వారికి కార్డులు ఇచ్చి, రెంట్స్ ఫిక్స్ చేసి,చట్టబద్ధంగా సపోర్ట్ చేయాలే తప్ప, ఇటువంటి హేయమైన చర్యలు చేపట్టి, ఎమ్మెల్యేలకు ప్రభుత్వానికి మచ్చలు తీసుకొస్తే సహించేది లేదని హెచ్చరించారు.మరల తిరిగి ఎమ్మెల్యే చేయమన్నారు అని చెప్పడం చాలా హేయమైన చర్యగా భావించి,ఫుడ్ కోర్ట్ తొలగింపును తీవ్రంగా ఖండించారు.

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పిలుపు.**

వనపర్తి,సెప్టెంబర్ 19 (ప్రజాస్వరం):ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థిక మిగులు చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య సూచించారు. స్వచ్ఛత హి సేవా 2025 లో భాగంగ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉదయం స్థానిక నల్ల చెరువు ట్యాంక్ బండ్ పరిసరాల్లో స్వాచ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగ ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్న చెత్త ను శుభ్రం చేసి ప్లాస్టిక్ కవర్లు, చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డును తరలించడం జరిగింది.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ప్లాస్టిక్ జరుగకుండా భూమిలో నీటిని ఇంకనివ్వకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్ల పైన, కాలువల్లో కాకుండా తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంవల్ల దోమలు ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలకు కారణాలు అవుతాయని అన్నారు. అనారోగ్యాల వల్ల సంపాదించిన డబ్బులు ఆసుపత్రికి వెచ్చించాల్సి వస్తుందని అందువల్ల పరిసరాల శుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, సహాయం లీడ్ అధికారి సాయి కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సమస్యలపై మంత్రి కి వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

కరీంనగర్,సెప్టెంబర్ 19 (ప్రజాస్వరం) మున్నూరు కాపు వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి నిధులు కేటాయించాలని,కోకపేట లో మున్నూరు కాపుల అభివృధి కేటాయించిన 5 ఎకరాల భూమి లో ఆత్మ గౌరవ భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి . మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు,అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్,ఈశంపల్లి వెంకన్న,ఆకుల సతీష్,వైద్యుల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణం కళ్ళు మూసుకున్న టౌన్ ప్లానింగ్

విశాఖపట్నం,సెప్టెంబర్ 19(ప్రజాస్వరం): జీవీఎంసీ జోన్ 5, వార్డ్ నెంబర్ 47లో అనుమతి లేకుండా అదనంగా అంతస్తు నిర్మిస్తున్నా స్థానిక సచివాలయం అధికారులు గాని, జోన్ 5 టౌన్ ప్లానింగ్ అధికారులు కాని స్పందించక విమర్శలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జీవీఎంసీ జోన్ 5పరిధిలో వార్డ్ నెంబర్ 47 వద్ద గల అనుమతులకు విరుద్దంగా ఓ భవన నిర్మాణం సాగుతోంది. అనుమతులు తీసుకోకుండా అదనపు అంతస్తులు నిర్మించడం, సెట్ బ్యాక్ లు లేకుండా అపార్ట్మెంట్ నిర్మించడం పరిపాటిగా మారింది. బిల్డరు ఇచ్చే పర్సంటేజీలు తీసుకుని అనుమతులు తీసుకోకుండా అంతస్తులు నిర్మిస్తున్నా వదిలేస్తున్నారు. నిబంధనలను పక్కన బెట్టి సాగిస్తున్న నిర్మాణపు పనులపై స్థానిక సచివాలయం ఉద్యోగులు కూడా దృష్టి సారించక పోవడం పట్ల బిల్డర్తో లాలూచీ పడ్డారనే ఆరోపణలకు బలం చేకూరుతోంది. బిల్డర్ అనుమతి తీసుకోకుండా మరో అంతస్తు నిర్మిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించు కోవడం లేదు. ఈ నిర్మాణానికి జోన్ ఇన్చార్జి ఏసీపీ తిరుపతి మద్దతు ఉన్నట్లు స్థానికంగా ప్రచారం సాగుతోంది. బిల్డర్ కడుతున్న ఈ బిల్డింగ్ వ్యవహారంపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక కోరుతున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి

ఉన్నత స్థాయికి ఎదగాలి.

- **తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి.**
- **విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.**
- **ఏసిటీవో ప్రసన్న కుమార్ రెడ్డిని స్ఫూర్తిగా.. ప్రేరణగా తీసుకోవాలి.**
- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

పెద్దమందడి,సెప్టెంబర్ 19(ప్రజాస్వరం):విద్యార్థులు బాల్యం నుండే క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పిల్లలు ఆకర్షించే విధంగా తరగతి గదుల్లో కార్టూన్లు, సైంటిస్టుల చిత్రాలతో వేసిన పెయింటింగ్ గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (ఏసిటిఓ) ప్రసన్న కుమార్ రెడ్డి సారధ్యంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు ఎంఈఓ మంజులత, స్థానిక ప్రధానోపాధ్యాయులు బండి శ్రీనివాసులు, జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శాంతన్న, ఎస్సై శివ కుమార్ లతో కలిసి షూస్ (బూట్లు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమందడికి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డి బాగా కష్టపడి కానిస్టేబుల్ నుంచి రెవెన్యూ, ఎస్సై వంటి ఎన్నో ఉద్యోగాలు సాధించి గ్రూప్ 2 అధికారిగా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ విధుల్లో చేరి పేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి స్ఫూర్తి, ప్రేరణగా ప్రతి ఒక్కరూ జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు నిరంతరం నిఘా పెడుతూ క్రమశిక్షణతో పెంచాలని కోరారు. అంతకుముందు ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల కోసం ఇక్కడే చదివి దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఫోన్ నంబర్లు సేకరించి 70 మందితో గ్రూపు క్రియేట్ చేసి 16 వేల బడ్జెట్ తో ప్రారంభించామని ఆయన తెలిపారు. అలాగే గురుకుల, నవోదయ ప్రవేశ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు విద్యార్థులకు పుస్తకాలు కూడా అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. కష్టపడి బాగా చదివితేనే జీవితంలో పైకి వస్తామన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జీకే శ్రీనివాస్, రోజా రాణి, కిరణ్ కుమార్, సుచిత్ర, ఈశ్వర్, మధు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999